మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 223
పేజీలు : 3

గురువారం
12.03.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## కేంద్ర మాజీమంత్రి కావూరు సాంబశివరావు కన్నుమూత



**టి మీడియా మార్చి 11 ,హైదరాబాద్ బ్యూరో :** కేంద్ర మాజీమంత్రి కావూరు సాంబ శివరావు (82) కన్నుమూశారు. హైదరాబాద్?లోని స్టార్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. మచిలీపట్నం, ఏలూరు నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచారు. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో ఆయన కేంద్రమంత్రిగా పనిచేశారు. కావూరు మృతిపట్ల పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్? రెడ్డి సామాజిక మాధ్యమం ఎక్స్? వేదికగా ట్వీట్? చేశారు. కావూరు సాంబశివరావు కన్నుమూశారని తెలిసి విచారం వ్యక్తం చేస్తున్నామని కిషన్? రెడ్డి పేర్కొన్నారు. ఐదుసార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా వారు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని ఆయన సేవలను కొనియాడారు. వారికి ఉన్న సుదీర్ఘ అనుభవంతో ప్రజాసమస్యలపై పార్లమెంటులో తన గళాన్ని వినిపించారన్నారు

## అమెరికా ఇరాన్

# యుద్ధం ఎఫెక్ట్?



- **గ్యాస్ సిలిండర్, వంటనూనె ధరలపై ప్రభావం**
- **మూతపడుతున్న హోటళ్లు, రెస్టారెంట్లు**

**టి మీడియా మార్చి 11 ,ఢిల్లీ బ్యూరో :** మధ్య ప్రాచ్యంలో యుద్ధం నేపథ్యంలో ప్రపంచం మొత్తం సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా వాణిజ్యపరమైనటువంటి ఆంక్షలు కారణంగా ఇంధనం, ఇతర సరకుల రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడటంతో వస్తువుల కొరత ఏర్పడుతుంది. దీని ప్రభావంతో వంటగ్యాస్? సిలిండర్, వంటనూనెల ధరలు పెరుగుతున్నాయి. రానున్న రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలకు రెక్కలొచ్చే అవకాశాలున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. తగిన నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం భరోసా ఇస్తున్నప్పటికీ ప్రభావం కొంత వరకు కనిపిస్తోంది. మరోవైపు విదేశీ పండ్ల ధరల్లో కూడా పెరుగుదల కనిపిస్తుండగా, మన దేశం నుంచి విదేశాలకు ఎగుమతయ్యే వస్తువుల ధరలు మాత్రం అమాంతం పడిపోయాయి.

### పండగల వేళ పరేషాన్

రంజాన్? పండగతో పాటు ఉగాది పర్వదినం కూడా సమీపిస్తున్నాయి. పవిత్ర రంజాన్ మాసంలో పండ్లతో పాటు ఖర్జూరం వినియోగమనేది అధికంగా ఉంటుంది. ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల వేళ యాపిల్, కివీలతో పాటు మరికొన్ని పండ్ల ధరలపై ఈ ప్రభావం ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు.గ్యాస్? సిలెండర్?పై భారం : ఉమ్మడి ఆదిలాబాద్? జిల్లాతో పాటు పలుచోట్ల గ్యాస్? సిలిండర్ ధరలు పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలపై ప్రభావం పడుతోంది. తాజాగా బుకింగ్ గడువును 25 రోజులకు పెంచారు. దీనివల్ల సామాన్యులకు ఇబ్బందులు తప్పడం లేదు. సిలిండర్ ధర రూ.60 పెంచడంతో ఈ భారం నేరుగా గ్యాస్? వినియోగదారులపై పడుతోంది. మరోవైపు కమర్షియల్ సిలిండర్ ధర రూ.115కు పెరిగింది. దీంతో చిరువ్యాపారుల ఉపాధిపై ప్రభావం చూపుతోంది.నూనెల ధరలు మండుతున్నాయ్ : ఓ వైపు పెరిగిన గ్యాస్ సిలిండర్? ధరలకు తోడు వంట నూనెల ధర లీటరుకు రూ.10 నుంచి 15 పెరిగింది కొన్ని కంపెనీల నూనె సరఫరా నిలిచిపోయింది. గత నెలలో సన్?ఫ్లవర్ నూనె రిటైల్ ధర రూ.155 ఉండగా, తాజాగా రూ.175కు చేరుకుంది. దీంతో సామాన్యుడిపై అదనపు ధరా భారం పడుతోంది. మరోవైపు పామాయిల్ ధర లీటరుకు రూ.20 పెరిగింది.రైతులపై ప్రభావం ఎంత : ఇంధనం కొరత ప్రభావంతో ప్లాస్టిక్, కెమికల్ ఉత్పత్తుల ధరలు పెరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. ఎరువుల ఉత్పత్తి తగ్గినట్లయితే వాటి ధరలు కూడా పెరిగే అవకాశం ఉందనేటువంటి అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఎగుమతులు నిలిచిపోవడం వల్ల పత్తి బేళ్ల కొనుగోలు నిలిచిపోయింది. సోయా ఉప ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతయ్యేవి. తాజాగా వాటి క్రయవిక్రయాల్లో కాస్త స్తబ్ధత నెలకొంది. గుడ్లు ఎగుమతులు నిలిచి ధరలు అమాంతం పడిపోయాయి. మొన్నటి గుడ్డు ధర ఆరు రూపాయలు ఉండగా, ఇప్పుడు రూ.3.50కి పడిపోయింది.

### హోటల్స్ మూసివేసేందుకు ప్రయత్నాలు

నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా డొమెస్టిక్ గ్యాస్ వాడితే కేసులు తప్పవు. చాలామంది గ్యాస్ ఉన్నంతవరకే హోటల్స్ నడిపి తర్వాత మూసివేసేందుకు యోచిస్తున్నారు. ప్రస్తుతం నల్లబజారులో గ్యాస్ కొని హోటల్స్ నడిపే పరిస్థితి లేదని చిన్న చిన్న హోటల్స్ యజమానులు పెదవి విరుస్తున్నారు. ఇంత రేట్లు పెట్టి గ్యాస్ కొని వ్యాపారం చేయడం సాధ్యం కాదని చెబుతున్నారు. చిరు వ్యాపారుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శివప్రతాప్ శుక్లా గవర్నర్‌గా ప్రమాణం



- **చేయించిన హైకోర్టు సీజే ఏకే సింగ్**
- **హాజరైన సీఎం, మంత్రులు, ప్రముఖులు**

**టి మీడియా మార్చి 11 ,హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్ర గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. ఉదయం 11.30 నిమిషాలకు లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎకే సింగ్ కొత్త గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో ప్రమాణం చేయించారు. గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రముఖులు హాజరయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లా రుద్రాపూర్‌లో 1952 ఏప్రిల్ 1న జన్మించిన శివప్రతాప్ శుక్లా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, యూపీ మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఇప్పటి వరకు హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా చేసిన శివప్రతాప్ శుక్లా తెలంగాణ గవర్నర్‌గా నియమితులయ్యారు.

### 1983లో బీజేపీ చేరిన శుక్లా

ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లా రుద్రాపూర్? గ్రామంలో 1952 ఏప్రిల్ 1న శుక్లా జన్మించారు. అదే గ్రామంలో పాఠశాల విద్యా పూర్తి చేసి, గోరఖ్?పూర్?లో కాలేజీ విద్యా పూర్తి చేశారు. ఆ తర్వాత న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందారు. ఇంతకముందు శివప్రతాప్ మోదీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సహాయమంత్రిగా పని చేశారు. ఈయన విద్యార్థిగా ఉన్నప్పుడే ఏబీవీపీ సంస్థాగత కార్యదర్శిగా పని చేశారు. ఆ తర్వాత 1983లో బీజేపీలో చేరారు. 1989లో మొదటిసారి గోరఖ్‌పూర్ నగర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనతాపార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ తర్వాత మళ్లీ 1991లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు.

### నాలుగు సార్లు ఎమ్మెల్యేగా

యూపీలో మొదటిసారి కల్యాణ్‌సింగ్ నేతృత్వంలో ఏర్పడిన బీజేపీ ప్రభుత్వంలో విద్యాశాఖ సహాయమంత్రిగా స్వతంత్ర హోదాలో పని చేశారు. నాలుగు సార్లు 1993, 1996లలో ఎమ్మెల్యేగా ఎన్నికై విధులు నిర్వహించారు. 1996లో కల్యాణ్‌సింగ్, రామ్‌ప్రకాశ్ గుప్తా, రాజనాథ్‌ల ప్రభుత్వాల్లో మంత్రిగా పని చేశారు. 20 ఏళ్ల తర్వాత 2016 జూన్ 10వ తేదీన యూపీ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎంపికయ్యారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రిగా మోదీ ప్రభుత్వంలో బాధ్యతలు తీసుకున్నారు. అలా ఎనిమిదేళ్లపాటు 2022 జులై 5 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. మూడేళ్ల కిందట 2023 ఫిబ్రవరి 18న హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా నియమితుల య్యారు. ఇప్పుడు తెలం గాణకు బదిలీ అయ్యారు.

## చమురు సప్లైకు ఢోకా లేదు

- **కొత్తచోట్ల నుంచి ఎల్ఎన్‌జీ కొనుగోలు**
- **కేంద్ర ప్రభుత్వం**



**టి మీడియా, మార్చి 10,ఢిల్లీ బ్యూరో :** పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌కు ముడి చమురు, వంటగ్యాస్ సప్లైలపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. వైవిధ్యభరిత మార్గాల ద్వారా భారత్‌కు ఇప్పటికీ ముడి చమురు సప్లై సురక్షితంగా జరుగుతోందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ వెల్లడించారు. భారత్ రోజూ 55 లక్షల బ్యారెళ్ల ముడి చమురును వినియోగిస్తుందని, వైవిధ్యభరిత మార్గాల ద్వారా ఇప్పుడు మన దేశానికి చేరుతున్న ముడి చమురు మోతాదు హర్మూజ్ జలసంధి మీదుగా వచ్చే దాని కంటే ఎక్కువగానే ఉందని తెలిపారు.భారత గ్యాస్ కంపెనీలు కొత్త చోట్ల నుంచి ఎల్ఎన్‌జీ కార్గోలను కొనుగోలు చేశాయన్నారు. బుధవారం ఢిల్లీలో భారత పెట్రోలియం, సహజ వాయువు శాఖ, విదేశాంగ శాఖ నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ వివరాలను ఆమె చెప్పారు. మిడిల్ ఈస్ట్ సైనిక ఘర్షణల్లో ఇద్దరు భారతీయులు చనిపోయారని, ఒకరి ఆచూకీ గల్లంతైందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ప్రవాస భారతీయుల భద్రతకే తాము అధిక ప్రాధాన్యత ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేలు దానం కడియం అనర్హత పిటిషన్లు డిస్మిస్

- **తీర్పు ప్రకటించిన స్పీకర్**



**టి మీడియా మార్చి 11 ,హైదరాబాద్ బ్యూరో :** ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిపై అనర్హత పిటిషన్లను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ డిస్మిస్ చేశారు. ఆ ఇద్దరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల పై రేపు సుప్రీం కోర్టులో విచారణ ఉండడంతో ఇవాళ తీర్పును వెల్లడించారు.ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు : ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ తీర్పువెలువరించిన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతికి క్లీన్ చీట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై దాడి అని ఆయన అభివర్ణించారు. ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజని కేటీఆర్ అన్నారు. ఇది కేవలం తీర్పు కాదని, అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను వ్యక్తిగత లాభాల కోసం మార్చుకుంటే, స్పీకర్ దానికి ముద్ర వేస్తే ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని కేటీఆర్ ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో సమాధానం చెబుతారని వివరించారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచన

- **మార్చి 15 నుంచి కురిసే అవకాశం**

**టి మీడియా మార్చి 11 ,హైదరాబాద్ బ్యూరో:** మార్చి నెల ఆరంభంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం పది గంటలకే ఎండలు మండిపోతుండటంతో.. మధ్యాహ్నం వేళ జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు. వేసవి తాపం ఇప్పుడే ఇలా ఉంటే.. ముందు ముందు ఇంకెంత తీవ్రంగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్న తరుణంలో.. తెలంగాణ వాతావరణ శాఖ రాష్ట్ర ప్రజలకు చల్లని కబురు అందించింది. రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుంచి త్వరలోనే విముక్తి లభించనుంది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి.తెలంగాణ, ఏపీ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే.. జూన్ నాటికి అందుబాటులోకి..ఎండల తీవ్రత తగ్గి.. పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మార్చి 14 వరకు ఎండలు ఇలాగే కొనసాగుతాయి. మార్చి 15 నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ప్రారంభమవుతాయి. కొన్ని ప్రాంతాల్లో గంటకు 30--40 కి.మీ వేగంతో వీచే గాలులతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం వంటి ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసిందిమార్చి 16, 17 తేదీల్లో కూడా రాష్ట్రంలోని పలుచోట్ల జల్లులు కురిసే అవకాశం ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ అకాల వర్షాల వల్ల ఎండల నుంచి తాత్కాలికంగా ఉపశమనం లభించినప్పటికీ.. ఉరుములు, మెరుపుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



## అంతర్జాతీయ స్థాయి అగ్రికల్చర్ స్కూల్

- **కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు**




**టి మీడియా, మార్చి 11, అమరావతి :** వ్యవసాయానికి మరింత ప్రోత్సాహమిస్తూ ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ సదస్సులో ప్రకటన చేశారు. అధికారుల ఫీల్డ్ విజిట్లపై ప్రత్యేక పోర్టల్ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం పని చేసేది పేదల కోసమే అని సంపన్నుల కోసం కాదని తేల్చి చెప్పారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ విక్రయదారులుగా మారేలా ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. పంట కాల్వల పూడికతీత, చెరువుల లింకేజీకి 90 రోజుల యాక్షన్ ప్లాన్?ను సీఎం ప్రకటించారు.

### అగ్రికల్చర్ స్కూల్

అమరావతి సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో రెండు రోజుల పాటు జరిగే 6వ కలెక్టర్ల సదస్సు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగానికి ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ఐటీ, క్వాంటం, ఏఐ వంటి రంగాల్లో కొత్త టెక్నాలజీలు, ల్యాబులు ఏర్పాటు చేస్తున్న తరహాలోనే వ్యవసాయానికి మరింత ఊతమిచ్చేలా వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్?లో అంతర్జాతీయ స్థాయి అగ్రికల్చర్ స్కూల్ ఏర్పాటుపై మంత్రి పయ్యావుల కేశవ్ చేసిన ప్రదిపాదనలు బాగున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు కితాబిచ్చారు.

మంత్రులు, అధికారులతో జరిపిన చర్చలపై రాత్రి ఆలోచించాను అంటూ ఆయన

మిగతా 3లో..

## గ్యాస్ కొరతపై కేంద్రం అబద్ధమాడుతోంది'

- **పార్లమెంట్ ఎదుట ఆందోళన**




**టి మీడియా, మార్చి 10,ఢిల్లీ బ్యూరో :** పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా నెలకొన్న గ్యాస్? కొరత విషయంలో కేంద్రం అనుసరిస్తున్న తీరుపై కాంగ్రెస్ మండిపడింది. గ్యాస్ కొరత గురించి వాస్తవాన్ని ప్రజలకు చెప్పకుండా మోదీ సర్కార్ అబద్ధమాడుతోందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. కొరత లేనప్పుడు కమర్షియల్ సిలిండర్ల సరఫరాను నిలిపివేయాలని ఏజెన్సీలకు ఆదేశాలు ఎందుకిచ్చారని ప్రశ్నలు గుప్పించారు. అలాగే, పార్లమెంట్? ఎదుట కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన చేపట్టారు. ప్రధానమంత్రి రాజీపడ్డారంటూ రాసిన ఫ్లెక్సీలను పట్టుకుని పార్లమెంట్ ద్వారం వద్ద నినాదాలు చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల పర్యవసానాలు, ఎల్పీజీ కొరతపై చర్చించాలంటూ డిమాండ్ చేశారు. ఇందులో కాంగ్రెస్? అగ్రనేత ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్? సహా ఇతర ఎంపీలు పాల్గొన్నారు.

# ఖాళీ ప్లాట్లలో కంపచెట్లను తొలగించాలి





## ఈగలు, దోమలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**టీ మీడియా, మార్చి 11, వనపర్తి బ్యూరో** :పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని, కాబట్టి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతి ఒక్కరు పరిశుభ్రత కోసం నడుం బిగించాలని ప్రజలకు అవగాహన కల్పించి ఇండ్ల మధ్య ఉండే చెత్తాచెదారం శుభ్రం చేయాలని అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి.వనపర్తి మున్సిపాలిటీ లోని ఇండ్లు మధ్యలో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు పెరిగి దోమలకు, ఈగలకు నిలయాలుగా మారు తున్నాయి. మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత యాజమానులదే. అధికారులు వారికి నోటీసులు జారీ చేయాలి. అవసరమైతే వారిపై చర్యలు తీసుకోవాలి. కానీ పట్టణంలో అలాంటి పరిస్థితి కన్పించడం లేదు. చాలా కాలనీల్లో యజమానులు తమ స్థలాలను శుభ్రం చేసుకోవడం లేదు. కాలనీలల్లో శుభ్రత పాటించాలని చెప్పే అధికారులు మాత్రం తగు జాగ్రత్తలు తీసుకోవడం లేదని ప్రజలు చెబుతున్నారు. మరికుంట, పీర్లగుట్ట, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, జంగిడిపురం, రామ్ నగర్ కాలనీలలో నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగాయి. దీనికితోడు పరిసర ప్రజలు చెత్త చెదారం వేస్తున్నారు. ఆ ఖాళీ స్థలాల్లోకి వర్షపు నీరు, వృధా నీరు చేరి దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు వృద్ధి చెంది నివాసాల్లోకి ప్రవేశిస్తున్నాయని, వరాహాలు తిరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. మున్సిపాలిటీల్లో పలుచోట్ల డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. రోడ్లపై ప్రజలు నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేయిస్తే బాగుంటుందని కాలనీ ప్రజలు కోరుతున్నారు.




### విగ్రహ ప్రతిష్ఠ స్థలంకోసం

## చైర్మన్ కు వినతి పత్రం

**టీ మీడియా, మార్చి11 , పెబ్బేరు:**పెబ్బేరు మండల కేంద్రంలో బహుజన ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు తగిన స్థలాన్ని కేటాయించాలని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ఎక్కడైనా బైపాస్ రోడ్డుదగ్గర విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించి కేటాయించాలని విన్నవించారు.ఈ విగ్రహావిష్కరణ ద్వారా బహుజన వీరుని స్మృతిని చాటుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు మున్సిపాలిటీ కార్యవర్గం త్వరితగతిన స్పందించి స్థలాన్ని అప్పగించాలని కోరారు ఈ కార్యక్రమంలోమండల గౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎస్ రమేష్ గౌడ్, వి ఉమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జి రాఘవేంద్ర గౌడ్ ,పి రాజు గౌడ్ ,పబ్బ శేఖర్ గౌడ్, కుందేన భాస్కర్ గౌడ్, దామోదర్ గౌడ్ ,సర్వయా గౌడ్, బలరాం గౌడ, రామన్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఇతర గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సాయంత్రం వరకే గ్యాస్ సిలిండర్లు

- హోటల్ యజమానులు ఆందోళన



**టి మీడియా మార్చి 11 , అమరావతి:** యుద్ధ ప్రభావం గ్యాస్‌ను తాకింది.. ఇప్పటికే కొన్ని దేశాల్లో పెట్రో, గ్యాస్ ధరలు భగ్గుమంటున్నాయి.. భారత్‌లోనూ కమర్షియల్‌తో పాటు వంట గ్యాస్ ధరలను కూడా పెంచేశారు.. ఇక, వంట గ్యాస్‌కు ప్రాధాన్యత ఇస్తూనే.. కమర్షియల్ గ్యాస్‌కు కోత పెడుతున్నారు.. దీంతో, ఇప్పటికే పలు సిటీల్లో హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడే పరిస్థితి వచ్చింది.. ఆంధ్రప్రదేశ్‌లోనూ కొన్ని ప్రాంతాలకు గ్యాస్ కొరత ఎఫెక్ట్ తాకింది.. ఇక, కాకినాడలో గ్యాస్ సిలిండర్ల కొరతపై హోటల్ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని హోటల్స్ మరియు స్టార్ హోటల్స్ వద్ద ప్రస్తుతం ఉన్న గ్యాస్ సిలిండర్లు రేపు సాయంత్రం వరకు మాత్రమే సరిపోతాయని హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.రేపటి తర్వాత పరిస్థితి అనిశ్చితంహోటల్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్టీవీతో మాట్లాడుతూ, ఎల్లుండి నుంచి గ్యాస్ సిలిండర్ల పరిస్థితి ఎలా ఉంటుందో తమకు స్పష్టంగా తెలియడం లేదన్నారు. ఒకవైపు మంత్రి గ్యాస్ సిలిండర్ల కొరత లేదని చెబుతున్నప్పటికీ, మరోవైపు ఏజెన్సీలు మాత్రం ఎమ్మార్వోలు గ్యాస్ సిలిండర్లు ఇవ్వొద్దని చెప్పారని తమకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా నిలిచిపోతే హోటల్స్ నిర్వహించడం చాలా కష్టమవుతుందని యజమానులు అంటున్నారు. అవసరమైతే కట్టెల పొయ్యిలు, పుల్లలు ఉపయోగించి హోటల్స్ నడపాల్సిన పరిస్థితి కూడా రావచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**క్యాటరింగ్ ఇబ్బందులు**

ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో చాలా క్యాటరింగ్ ఆర్డర్లు ఇప్పటికే తీసుకున్నామని హోటల్ యజమానులు తెలిపారు. గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేకపోతే ఆ ఆర్డర్లను ఎలా నిర్వహించాలో అర్థం కావడం లేదని చెప్పారు. ఇదే పరిస్థితి కొనసాగితే మొదట హాఫ్ డే మాత్రమే హోటల్స్ నడపాల్సి వస్తుందని, పరిస్థితి మారకపోతే చివరికి హోటల్ ఇండస్ట్రీ పూర్తిగా మూసివేయాల్సి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హాస్పిటల్స్ మరియు హాస్టల్స్‌కు మినహాయింపులు ఇచ్చినట్లే హోటల్స్‌కు కూడా గ్యాస్ సరఫరాలో మినహాయింపు ఇవ్వాలని హోటల్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది..

## సైనికా దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ



**టీ మీడియా, మార్చి 11, అమరచింత** :వనపర్తి జిల్లా అమరచింత సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ మాట్లాడుతూ ఇరాన్ పై , అమెరికా ఇజ్రాయిల్ సైనికా దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు .అంతర్జాతీయ నియమాలను ఉల్లంఘించడమేనని, అమెరికా ఒక అంతర్జాతీయ ఉగ్రవాద శక్తి గా మారిందని విమర్శించిన సిపిఎం రాష్ట్ర జాన్ వేస్లీ.ఇరాన్‌పై జరుగుతున్న దాడుల విషయంలో మౌనంగా ఉన్న నరేంద్ర మోదీ.భారతదేశం తన విదేశీ విధానంలో అమెరికా,ఇజ్రాయెల్‌లకు అనుకూలంగా వ్యవహరించడం మానుకోవాలని,దేశ ప్రజల యొక్క గౌరవాన్ని కించపరిచేటట్టు పద్దతిలో ప్రధాని వ్యవహారిస్తున్న తిరును ఇప్పటికైనా యుద్దాని వ్యతిరేకించి ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేసారు.ఇరాన్ పై అమెరికా చేస్తున్న యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగి సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతుందని,యుద్ధం వల్ల భారత్ లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.



## సేవ చేసే వారికి ప్రాధాన్యత కల్పిస్తా

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి

**టీ మీడియా, మార్చి 11, వనపర్తి బ్యూరో :** పదవులు అనేవి బాధ్యతయుతంగా ఉండాలి కానీ, పదవులు తీసుకుని అలంకరణ ప్రాయంగా ఉండొద్దని , ప్రజల కోసం సేవ చేసే సమర్థవంతమైన వ్యక్తులను ప్రతిపాదించాలని పిలుపునిచ్చారు.నిరంతరం పార్టీ కోసం కష్టపడి , నిబద్ధతగా పనిచేసిన కార్యకర్తలను అక్కున చేర్చుకుని సముచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు.బుధవారం గోపాలపేట, ఏదుల కేంద్రాలల్లో మండల పార్టీ అధ్యక్షు, కార్యవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి శివసేన రెడ్డి హాజరై పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి పెద్దపీఠం వేయబోతున్నట్లు తెలిపారు. ఏప్పుడైనా ప్రజలకు నిరంతరమైన సేవ చేసేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాన్ని చేస్తున్న ప్రతిపక్ష నాయకుల పై నిరాధారణమైన మాటలు మానుకోవాలనీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త స్పందించి వెంటనే తిప్పి కొట్టే ప్రయత్నం చేయాలని సూచించారు.

అలాగే ఎలాంటి వర్గాలు లేకుండా, ఐక్యతగా ఉంటూ పని చేద్దామని, ఏలాంటి అపోహలు లేకుండా అందరం కలిసి మెలిసి పనిచేసే పార్టీని ముందు తీసుకెళ్లాలని , ప్రజలకు సేవలు అందించడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అజెండా అన్నారు. కొత్తగా ఎన్నుకున్న మండల అధ్యక్షుల కార్యవర్గానికి సంబంధించిన అంశాలపై మాట్లాడారు. మండల అధ్యక్షులుగా దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించారు. మండల అధ్యక్షులుగా నియమించిన వారికి త్వరలోనే శిక్షణ తరగతులు ఏర్పాటు చేనున్న మన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఒబిసీ నాయకులు కోట్ల రవి, సీనియర్ నాయకులు తిరుపతయ్య, బ్రహ్మాచారి, సాయి చరణ్ రెడ్డి పాండు సాగర్, రణధీర్ రెడ్డి, మండలాధ్యక్షుడు గణేష్ గౌడ్, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు ఆదిత్య,, సర్పంచులు లోకారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జోగు శాంతన్న, శ్రీనివాస్ చారీ,శివ, కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్




**టి మీడియా ,మార్చి 11 ,ఫరూక్ నగర్** :రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' అమలులో అలసత్వం వహించిన అధికారులపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సంబంధిత సిబ్బందిపై వేటు వేశారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో విఫలమైన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫరూక్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం. సరోజపై ఈ చర్యలు తీసుకున్నారు. పై అధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండానే విధులకు గైర్హాజరు కావడం, కార్యాలయ రికార్డుల నిర్వహణలో అస్తవ్యస్తంగా వ్యవహరించడం ఆమె సస్పెన్షన్‌కు ప్రధాన కారణాలుగా నిలిచాయి.ఇదే మండలంలోని కాశిరెడ్డి గూడ పంచాయతీ కార్యదర్శి కె. వాసవాచారి కూడా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారు. ప్రజా పాలన లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమవ్వడం, రోజువారీ కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయడంతో ఆయనపై కూడా వేటు పడింది. ఈ నెల 9వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి (డిపివో) సురేష్ మోహన్ ఫరూక్ నగర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో పనుల తీరును పరిశీలించిన ఆయన పలు లోపాలను గుర్తించి కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. ఈ నివేదిక ఆధారంగానే క్రమశిక్షణా చర్యలు అమలయ్యాయి.కేవలం కార్యదర్శులనే కాకుండా.. పర్యవేక్షణలో విఫలమైన ఉన్నతాధికారులను కూడా కలెక్టర్ వదలలేదు. మండలంలోని కార్యదర్శులకు సరైన దిశానిర్దేశం చేయడంలో విఫలమైన ఫరూక్ నగర్ మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) ఎం. జయంత్ రెడ్డికి ఛార్జ్ మెమో జారీ చేశారు.కందుకూరు మండలంలోని కందుకూరు, ముచ్చర్ల, కొత్తగూడ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా తడి చెత్త, పొడి చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను కార్యదర్శులు ఇంద్రసేన రెడ్డి, శ్రీహరి, నరేందర్ గౌడ్లకు డీపీఓ షోకాజ్ నోటీసులు అందజేశారు.

## స్కూల్ ను తనిఖీచేసిన ఎం ఈ ఓ

**టీ మీడియా, 11,మార్చి పెబ్బేరు:** బుధవారం పెబ్బేరు మండలంలోని బునియాది పుర్ పీ ఎం శ్రీ ప్రాథమికోన్నత పాఠశాలలో మండల విద్యాధికారి జయరాములు మధ్యాహ్నం వేళలో సందర్శించడం జరిగింది ఈ తనిఖీలో భాగంగా పాఠశాలలో చదివిన అమలవుతున్న ఎఫ్ ఎల్ ఎస్ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రాంలతోపాటు విద్యార్థుల ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు తరగతి గదిలో తెలుగు గణితం ఇంగ్లీష్ విషయాలలో విద్యార్థులను ప్రత్యక్షంగా పరిశీలించి వారి ప్రదర్శన సంతృప్తికరంగా ఉందని ప్రశంసించారు అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి వారికి విద్యార్థుల భోజన విషయంలో విలువైన సూచనలు ఇచ్చారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉపాధ్యాయుడు దయానంద్ అనురాధ కీర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కన్న కూతురిపై అత్యాచారం

- 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష



**టీ మీడియా, మార్చి 11, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పానగల్ మండలానికి చెందిన వల్లెపోలు కురుమయ్య తన సొంత కూతురుకు బుక్కులు ఇప్పిస్తానని చెప్పి నమ్మించి, పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగాపురం గ్రామ సమీపంలో జూరాల కాల్వ వద్ద తేది2025 న మధ్యాహ్న సమయంలో తన సొంత కూతురిపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు.ఈ విషయాన్ని బాలిక తన తల్లికి తెలియజేయగా, పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి కేసు నమోదు చేయగా, కొత్తకోట సీఐ రాంబాబు గారు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలు సేకరించడం, బాధితురాలి వాంగ్మూలం నమోదు చేయడం అవసరమైన చట్టపరమైన చర్యలు పూర్తి చేయడం జరిగింది.అనంతరం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆదేశాల మేరకు సీఐ రాంబాబు, ఎస్సై యుగంధర్ రెడ్డి, కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యం, కోర్టు కానిస్టేబుల్ సంజీవయ్య సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి సమర్థవంతంగా వాదనలు వినిపించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత నిందితుడిపై నేరం నిరూపితమైందని నిర్ధారించి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసినపోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## కారుణ్య మరణానికి సుప్రీంకోర్టు అనుమతి



**టి మీడియా, మార్చి 10,ఢిల్లీ బ్యూరో :**సుప్రీంకోర్టు ఇవాళ కీలక తీర్పు ఇచ్చింది. 13 ఏళ్లుగా అచేతన స్థితిలో ఉన్న ఓ వ్యక్తి కారుణ్య మరణానికి కోర్టు ఆదేశించింది. 32 ఏళ్ల హరీశ్ రాణా అనే వ్యక్తి.. 2013లో బిల్డింగ్ మీద నుంచి కింద పడి కోమాలోకి వెళ్లాడు. అయితే లైఫ్ సపోర్టుపై అతనికి చికిత్స కొనసాగిస్తున్నారు. ఆ కేసులో పాసివ్ యుథనేసియాకు కోర్టు అనుమతి ఇచ్చింది. జస్టిస్ జేబీ పర్దివాలా, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసులో ఆదేశాలు ఇచ్చింది.లైఫ్ సపోర్టింగ్ చికిత్స పొందుతున్న హరీశ్ రాణా తండ్రి అశోక్ రాణా దాఖలు చేసిన పిటీషన్ ఆధారంగా కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ కేసులో జనవరి 15వ తేదీన కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. అయితే హరీశ్ రాణాకు కొనసాగిస్తున్న లైఫ్ సపోర్టు చికిత్సను ఉపసంహరించాలని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ హరీశ్ రాణా కోలుకునే అవకాశం లేదని గతంలో రెండు మెడికల్ బోర్డులు పేర్కొన్నాయి. లైఫ్ సపోర్టు చికిత్సను నిలిపివేయాలని ఆ మెడికల్ బోర్డులు సూచించాయని, ఈ దశలో కోర్టు జోక్యం అవసరం లేదని, కానీ ఇది తొలి కేసు కాబట్టి, కోర్టుకు రిఫర్ చేయాల్సి వచ్చిందని బెంచ్ పేర్కొన్నది. చాలా మార్యాదపూర్వకర రీతిలో లైఫ్ సపోర్టును తొలగించాలని కోర్టు తన ఆదేశాల్లో వెల్లడించింది.పంజాబ్ యూనివర్సిటీలో హరీశ్ రాణా పెయింగ్ గెస్ట్‌గా ఉన్న సమయంలో.. 2013లో నాలుగవ అంతస్తు నుంచి కింద పడిపోయాడు. అతనికి తీవ్ర స్థాయిలో గాయాలయ్యాయి. మెదడుకు గాయం కావడం వల్ల అప్పటి నుంచి అతనికి లైఫ్ సపోర్టు చికిత్సను అందిస్తున్నారు. బెడ్ మీద ఉండి అచేతన స్థితిలో చికిత్సను పొందుతున్నాడు. ట్రాకోస్టోమీ ట్యూబ్ ద్వారా ఊపిరి పీల్చుకుంటున్నాడు. గ్యాస్ట్రోజేజునోస్టమీ ట్యూబ్ ద్వారా ఆహారాన్ని అందిస్తున్నారు. అయితే 13 ఏళ్లుగా చికిత్స వల్ల ఎటువంటి మార్పు జరగలేదని మెడికల్ బోర్డులు రెండు సార్లు చెప్పాయి.

## కావూరి సాంబశివరావు మృతికి కేటీఆర్ సంతాపం



**టి మీడియా మార్చి 11 ,హైదరాబాద్ బ్యూరో :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర జౌళి శాఖ మాజీ మంత్రి కావూరి సాంబశివరావు మృతికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కావూరితో గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కావూరి ఆత్మ శాంతించుగాక అని పేర్కొన్నారు.2013లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో జౌళిశాఖ మంత్రిగా ఉన్న కావూరిని తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గానికి ఆహ్వానించానని కేటీఆర్ చెప్పారు. నాడు కావూరి కేవలం నియోజకవర్గాన్ని సందర్శించడం మాత్రమేగాక పవర్ లూమ్ పరిశ్రమకు తన మద్దతు తెలిపారని చెప్పారు.

## ప్రభుత్వ పీజీ కాలేజ్ హాస్టల్స్ మంజూరు

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



**టీ మీడియా, మార్చి 11, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో పీజీ కాలేజ్ మంజూరు చేసి నిర్మించుకోవడం జరిగింది. అప్పటినుండి పీజీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు హాస్టల్ సౌకర్యం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు హాస్టల్స్ లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్న విషయం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగింది.ఇట్టి విషయానికి స్పందించిన చిన్నారెడ్డి వెంటనే పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ కి చరవాణిలో మాట్లాడి యూనివర్సిటీ గ్రాంట్స్ నుండి పీజీ బాలికల హాస్టల్ కు 200 విద్యార్థులకు 911,16 లక్షలు


పీజీ బాలుర హాస్టల్ కు 150 విద్యార్థులకు 672,48 లక్షలు మంజూరు చేయించడం జరిగింది.హాస్టల్స్ విషయంపై స్పందించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ కి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పీజీ విద్యార్థుల చిరకాల కోరిక హాస్టల్స్ త్వరలోనే నిర్మాణం చేపట్టి వారి కోరిక నెరవేరుతుందని చిన్నారెడ్డి తెలిపారు.

## మహిళల సాధికారతకు ప్రభుత్వం కృషి




**టీ మీడియా ,మార్చి 11, ఆత్మకూర్** :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూర్ మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జీ. నాగమణి, వైస్ చైర్మన్ ఎం. శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ గారు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జీ. నాగమణి గారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి విశేష విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం స్థానిక సంస్థలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు.వైస్ చైర్మన్ శ్రీ ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం సమాజ పురోగతికి ఎంతో అవసరమని, మహిళల కృషి ప్రతి రంగంలోనూ కనిపిస్తుందని అన్నారు.మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లను, మహిళా వార్డు ఆఫీసర్లను, మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం



**టీ మీడియా ,మార్చి 11, ఆత్మకూర్** :వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో ఈ రోజు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జీ. నాగమణి అధ్యక్షత వహించగా,వైస్ చైర్మన్ ఎం.శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్, కౌన్సిలర్లు సంబంధిత విభాగాల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, రోడ్ల మరమ్మతులు, ఆస్తి పన్ను వసూళ్లు వంటి వివిధ అంశాలపై కౌన్సిల్ సభ్యులు చర్చించారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు అవసరమైన పలు తీర్మానాలు ఈ సమావేశంలో ఆమోదించబడ్డాయి.మున్సిపల్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పన్నుల వసూళ్ల పెంపు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి విషయాల్లో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ సభ్యులు సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు మున్సిపాలిటీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

# సంస్కృత భాషలో అవధానం

- 200లకు పైగా శ్లోకాలు



**టి మీడియా మార్చి 11, బెంగళూరు :** ఇంగ్లీష్ వస్తేనే లోకం గుర్తిస్తుందనే ఆలోచనలు చాలామందిలో చూస్తుంటాం. పరభాషల మోజులో పడి కన్నతల్లి లాంటి మాతృభాష మర్చిపోతున్నాం. దేవభాష సంస్కృతం అంటే కేవలం పండితులకు మాత్రమే పరిమితం అని భావిస్తున్నాం. కానీ ఈ అపోహలన్నీ పటాపంచలు చేస్తోంది ఈ తెలుగు తేజం.ప్రస్తుతం బెంగళూరులో నివసిస్తున్న నరసింహదేవర జయలక్ష్మి ఉద్దండ పండితులు వేసే ప్రశ్నలకు చిటికెలో సమాధానం చెబుతూ, సంస్కృత భాషలో అవధానం చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. చిన్న వయసులోనే అష్టావధానం వైపు అడుగులేస్తున్న ఈ చిన్నారి ప్రతిభపై ప్రత్యేక కథనం.

### చదువుకుంటూనే సంస్కృతంపై దృష్టి

భారతీయ వారసత్వ సంపదను కాపాడుకోవడంలో ఒక్కొక్కరిది ఒక్కో శైలి. గోదావరి జిల్లాకు చెందిన జయలక్ష్మి చిన్నతనం నుంచే భాషలపై మక్కువ పెంచుకుంది. తండ్రి ఉద్యోగరీత్యా బెంగళూరులో స్థిర పడటంతో అక్కడ చదువుకుంటూనే సంస్కృతంపై ప్రత్యేక దృష్టి సారించింది. తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడవడంతో ఏడో తరగతిలోనే అసాధారణ ప్రతిభను చాటుతోంది.

### 'అవధానం'లో ప్రత్యేక శిక్షణ

తెలుగు, కన్నడ మాత్రమే కాదు హిందీ, ఇంగ్లీష్, ఫ్రెంచ్ భాషల్లోనూ మంచి పట్టు ఉంది జయలక్ష్మికి. ప్రస్తుతం మలయాళం, తమిళం కూడా నేర్చుకుంటోంది. ఈమెలోని సంస్కృత భాషా ప్రావీణ్యాన్ని గుర్తించిన ప్రముఖ పండితులు డాక్టర్ ధూళిపాళ మహదేవమణి జయలక్ష్మికి 'అవధానం'లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. గురువుల ఆశీస్సులతో కాశీ విశ్వనాథుని సన్నిధిలో తన తొలి సంస్కృత అవధానాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. ఇలా భాషలపై మక్కువ పెంచుకున్న జయలక్ష్మి, 200లకు పైగా శ్లోకాలు రచించారు.
చిన్నప్పటినుంచి నాన్నకు సంస్కృతం అంటే విపరీతమైన ఆసక్తి. కానీ ఆయనకు పరిస్థితులు అనుకూలించక చదువుకోలేకపోయారు. నేను సంస్కృతం చదువుకుని వ్యాఖ్యానాలను పట్టుకుని కాకుండా నిజమైన మూలలైనా రామాయణం, మహాభారతం, భాగవతంపై పట్టుసాధించాను. అమ్మ సైతం పాఠలు చెప్పడం, భక్తిని పెంపొందించారు. ఇవన్నీ నాపై ప్రభావం చూపించి సంస్కృతంపై పట్టు వచ్చేలా చేశాయి." – జయలక్ష్మి, సంస్కృత అవధాని

#### మురిసిపోతున్న తల్లిదండ్రులు

కుమార్తె సాధిస్తున్న విజయాలు చూసి మురిసిపోతున్నారు తల్లిదండ్రులు. ఆమె ఆసక్తులకు అనుగుణంగా అన్ని విధాలా సహకారం అందిస్తున్నామని వారు గర్వంగా చెబుతున్నారు. ప్రాచీన గ్రంథాలలోని విజ్ఞానాన్ని అకళింపు చేసుకుని, లోకానికి చాటిచెప్పాలన్న జయలక్ష్మి ఆకాంక్ష నెరవేరాలని కోరుకుందాం.

# రూ. వెయ్యి కోసం చంపేశాడు

- పాత నేరస్తుడి దారుణం



**టి మీడియా మార్చి 11 ,హైదరాబాద్ బ్యూరో:** పాత కక్షలు భూతగాదాలు అక్రమ సంబంధాల వ్యవహారంలో హత్యలు జరగడం చూస్తుంటాం. కానీ వెయ్యి రూపాయలు తిరిగి ఇవ్వలేదని కన్సల్టెన్సీ నిర్వాహకుడిని కత్తితో పొడిచి అంతం చేశాడో ప్రబుద్ధుడు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మధురానగర్‌లో ఈ దారుణం జరిగింది. వెయ్యి రూపాయల కోసం ఏకంగా హత్య చేయడంతో పోలీసులు అవాక్కయ్యారు. కేవలం డబ్బులు తిరిగి ఇవ్వాలేదనా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నారు.విజయవాడకు చెందిన సాయి శశికిరణ్ రెడ్డి కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ వచ్చి కన్సల్టెన్సీ నడుపుతున్నాడు. యూసఫ్ గూడ ప్రాంతంలో భార్య నాగభారతితో కలిసి వారాహి, సాయిరాం, బిజేఎస్ అనే మూడు మ్యాన్ పవర్ రిక్రూట్‌మెంట్ కన్సల్టెన్సీలు నిర్వహిస్తున్నాడు. నగరంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, ఇళ్లు వంటి వాటికి ఈ కన్సల్టెన్సీ ద్వారా పలువురిని ఉద్యోగాల్లో చేరుస్తూ ఉంటారు. ఉద్యోగంలో పెట్టించినందుకు గాను జాబ్?ను అనుసరించి ఫీజు తీసుకుంటున్నారు.

### డబ్బు ఇవ్వకపోతే చంపేస్తా


వారం రోజుల క్రితం నల్గొండకు చెందిన ప్రభుకుమార్ అనే వ్యక్తి ఉద్యోగం కోసం రాగా అతని వద్ద రూ.2,500 తీసుకుని బంజారాహిల్స్‌లోని హిల్టన్ కంపెనీలో గత నెల 24న ప్రభుకిరణ్‌ను ఉద్యోగంలో చేర్పించారు. ఉద్యోగం నచ్చలేదని రెండు రోజులకే తిరిగి కన్సల్టెన్సీ వద్దకు ప్రభుకిరణ్ వచ్చాడు. తన డబ్బు ఇవ్వాలని కోరాడు. దీంతో నిర్వాహకుడు శశికిరణ్ రూ.1500 తిరిగి ఇచ్చేశాడు. మిగతా వెయ్యి రూపాయలు కూడా ఇవ్వాలంటూ గొడవకు దిగాడు. తనపై కేసులున్నాయని డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానంటూ శశికిరణ్‌ను పలు మార్లు బెదిరించాడు. రెండు రోజులుగా బెదిరింపులు మరీ ఎక్కువయ్యాయి.ఈ నెల పదో తేదీన వారాహి కార్యాలయానికి వచ్చిన ప్రభుకుమార్ రిసెప్షన్‌లో ఉన్న లయతో మాట్లాడి శశికిరణ్ క్యాబిన్‌లోకి వెళ్లి తలుపు లోపల నుంచి గడియ పెట్టాడు. అతనితో వాగ్వాదానికి దిగి తన వెంట తెచ్చుకున్న కత్తితో శశికిరణ్?పై దాడి చేశాడు. అతని అరుపులు విన్న మరికొంతమంది సిబ్బంది క్యాబిన్ వద్దకు రాగా వారికి కత్తి చూపించి ప్రభుకుమార్ బెదిరించాడు. ఉద్యోగిని లయ అతనికి అడ్డుకోవడానికి ప్రయత్నించింది. ఆమెపై కూడా దాడి చేయడంతో చేతికి గాయాలయ్యాయి.

### నిందితుడి కోసం గాలింపు చర్యలు

వెంటనే కార్యాలయ సిబ్బంది డయిల్ 100కు ఫోన్ చేయగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శశికిరణ్‌ను, లయను ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శశికిరణ్ మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. లయ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. చనిపోయిన శశికిరణ్ భార్య ప్రస్తుతం గర్భవతి. ఇటీవలే ఘనంగా శ్రీమంతం నిర్వహించారు. త్వరలో తమ ఇంట్లోకి పండంటి పాపాయి వస్తుందని ఆనందపడుతున్న వేళ ఈ ఘోరం జరిగిపోయింది. నిందితుడి కోసం 4 బృందాలతో గాలిస్తున్నామని, అతనిపై నేర చరిత్ర ఉందని అనుమానిస్తున్నట్లు జూబ్లీహిల్స్ అదనపు డీసీపీ శ్రీకాంత్ తలిపారు.నిందితుడు ప్రభుకుమార్ పాత నేరస్తుడిగా పోలీసులు భావిస్తున్నారు. అతనికి ఇంకా ఎవరైనా సహకరించారా అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# తెలంగాణలో మరో డిస్కం ఏర్పాటు

- కొత్త సంస్థకు సీఎండీగా ముషారఫ్ అలీ ఫరూఖీ



**టి మీడియా మార్చి 11 ,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రంలో మూడో డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే పనిచేస్తున్న టీజీఎస్పీడీసీఎల్ టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థలకు అదనంగా కొత్త డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ కొత్త సంస్థకు తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ అనే పేరు పెట్టారు. దీనిని సాధారణంగా 'రైతు డిస్కమ్'గా కూడా పిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ సంస్థను కంపెనీస్ యాక్ట్--2013 ప్రకారం నమోదు చేయనున్నారు. హైదరాబాద్‌లోని మింట్ కంపౌండ్ ప్రాంతంలో ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కొత్త సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.ఈా కొత్త డిస్కమ్‌కు ఐఏఎస్ అధికారి ముషారఫ్ అలీ ఫరూఖీను ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. విద్యుత్ రంగంలో ఆయనకు ఉన్న పరిపాలనా అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త సంస్థ నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం ఆయనకు అప్పగించింది. 'రైతు డిస్కమ్' ప్రధానంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యుత్ సరఫరాను చూసుకుంటుంది. వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, మిషన్ భగీరథ వంటి తాగునీటి పథకాల కోసం అవసరమైన విద్యుత్ సరఫరాను ఈ సంస్థ నిర్వహించనుంది. అలాగే హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అవసరాలకు కూడా విద్యుత్ అందించే బాధ్యత ఈ సంస్థపై ఉంటుంది.తెలంగాణ, ఏపీ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే.. జూన్ నాటికి అందుబాటులోకి..ఈ సంస్థ ద్వారా కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, విద్యుత్ కొనుగోలు చేసి సరఫరా చేయడం, ట్రాన్స్‌ఫార్మర్లు , విద్యుత్ లైన్‌ల నిర్వహణ వంటి పనులు చేపడతారు. అదేవిధంగా విద్యుత్ వినియోగాన్ని లెక్కించడం, మీటర్ల నిర్వహణ చేయడం, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం వంటి బాధ్యతలను కూడా ఈ సంస్థ నిర్వర్తిస్తుంది.కొత్త సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్లలో విద్యుత్ శాఖకు చెందిన పలువురు అధికారులు సభ్యులుగా ఉంటారు. వీరిలో తిరుపతి రెడ్డి, పీ. కృష్ణారెడ్డి, వంగూరు మోహన్ రావు, ఎన్. నరసింహులు వంటి అధికారులు డైరెక్టర్లుగా నియమించబడ్డారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా, భారీ సాగునీటి ప్రాజెక్టులు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థపై భారం పెరుగుతోంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ సరఫరాను ప్రత్యేకంగా నిర్వహించేందుకు 'రైతు డిస్కమ్'ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# పడిపోయిన పల్లీ రేటు

- నిండాముంచారని రైతుల ఆవేదన



**టి మీడియా మార్చి 11 పాలమూరు :** ఫిబ్రవరిలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మార్కెట్లలో వేరుశనగ ధర గరిష్ఠంగా రూ.11 వేల నుంచి 12వేల పైనే పలికింది. సగటు ధరలు 9 నుంచి 10 వేలు ఉంది. పల్లికి ఉన్న డిమాండ్, చెల్లిస్తున్న ధరలు చూసి రైతులు ఎంతో సంతోషపడ్డారు. కాని ఆ ఆనందం ఎంతోకాలం నిలవలేదు. నెల వ్యవధిలో సగటు ధరలు ఒక్కసారిగా రూ.8 వేలకు పడిపోయాయి. ఎమ్?ఎస్పీ కంటే అధికంగా ధర పలుకుతున్నా వేరుశనగ రైతులు గిట్టుబాటు కాదంటున్నారు. పెట్టుబడులు, దిగుబడి, ఇతర ఖర్చులు పోతే ఏమీ మిగలడం లేదంటున్నారు.


### ప్రస్తుత కనిష్ఠ ధరలు 4వేలకు

రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా వేరుశనగ సాగయ్యేది ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే. నాగర్‌కర్నూల్ జిల్లాలోనే సుమారు లక్షపైగా ఎకరాల్లో వేరుశనగ సాగవుతుంది. గతేడాదితో పోల్చితే ఈసారి సాగు తగ్గింది. కాని దిగుబడి బాగానే వచ్చింది. జనవరి నుంచే పల్లి మార్కెట్లకు రావడం మొదలైంది. ఫిబ్రవరిలో ఉమ్మడి జిల్లాలోని మహబూబ్ నగర్, వనపర్తి, కల్వకుర్తి, అచ్చంపేట, నారాయణపేట, గద్వాల లాంటి మార్కెట్లలో పల్లికి మంచి ధర పలికింది. క్వింటా గరిష్ఠంగా రూ.12వేల వరకూ అమ్ముడు పోయింది. కనీస మద్దతు ధర 7,200 కంటే అధిక ధరలు రావడంతో పల్లి రైతులు సంతోషపడ్డారు. కానీ ఆ సంతోషం ఎక్కువ కాలం నిలవలేదు. ప్రస్తుతం కనిష్ఠ ధరలు 4వేలకు పడిపోయాయి.మహబూబ్?నగర్? మార్కెట్?కి 13 సంచుల్లో వేరుశనగను వేసుకొని రావడం జరిగింది. దీనివల్ల కొద్ది వరకు బయట పడుతామని అనుకుంటున్నాము. కాని పూర్తి స్థాయిలో లాభాలు అయితే వచ్చే పరిస్థితి లేదు. ఆశించిన దిగుబడి రాలేదు. పెట్టుబడి మాత్రం రూ.50 వేలు దాటిపోయింది." – వేరుశనగ రైతు

### ధరలు పెంచాలంటూ ధర్నాకు దిగిన రైతులు

గతేడాది వేరుశనగకు సరైన ధరల దక్కకపోవడంతో ఈసారి గతంలో కంటే తక్కువగా సాగైంది. ఎరువులు, పురుగు మందులు, కూలీ ఖర్చులు, యంత్రాలు అన్నింటికీ పెట్టుబడులు భారీగా పెరిగాయని రైతులు అంటున్నారు. ప్రభుత్వమిచ్చే కనీస మద్దతులో తమకు లాభం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల రూ.12వేల వరకూ పలికిన ధరలు నెల వ్యవధిలోనే అమాంతం పడిపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు కుమ్మక్కై ధరల్ని తగ్గిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పల్లీకి డిమాండ్ తగ్గడంతో ధరలు రావడం లేదని వ్యాపారులంటున్నారు. తేమశాతం, నాణ్యత సైతం ధరలపై ప్రభావం చూపుతాయని నాణ్యమైన వేరుశనగకు ఇప్పటికీ మంచి ధరే పలుకుతోందని అంటున్నారు.

# జాతరలో హోరాహోరీగా కుస్తీ పోటీలు



**టీ మీడియా ,మార్చి 11, టేక్మాల్ ప్రతినిధి:** మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో వెలసిన దుర్గమ్మ, పోచమ్మ అమ్మవార్ల జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. జాతరలో భాగంగా నిర్వహించిన కుస్తీ పోటీలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ప్రతి ఏటా హోలీ పండుగ ముగిసిన ఐదవ రోజు నుండి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో భాగంగా, నాలుగవ రోజున అమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించి కుస్తీ పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు.సరిహద్దు రాష్ట్రాల పైల్వాన్ల సవాల్‌ఈ కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల నుండి భారీగా పైల్వాన్లు తరలివచ్చారు. హోరాహోరీగా సాగిన ఈ పోటీలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేల సంఖ్యలో తరలివచ్చారు. ఉత్కంఠభరితంగా సాగిన అంతిమ పోరులో మహారాష్ట్రలోని లాతూరుకు చెందిన అభిజిత్ పైల్వాన్ విజేతగా నిలిచారు.సన్మానంవిజేతగా నిలిచిన అభిజిత్‌కు గ్రామ సర్పంచ్ సుధాకర్ వెండి కడియాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా ఏటా కుస్తీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వైభవంగా ఉత్సవాలుఐదు రోజుల పాటు జరిగిన ఈ జాతరలో మొదటి రోజు బోనాలు, రెండవ రోజు బండ్ల ఊరేగింపు, మూడవ రోజు బండి షిడి కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకరయ్య, వార్డు సభ్యులు శివ గౌడ్, వీరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, నాయకులు మాణిక్యం, సాగర్, పాపయ్య, శివ, దేవేందర్, సాయి శేషు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# గల్ఫ్‌కు 58 విమానాలు

- ఎయిర్ ఇండియా షెడ్యూల్ విడుదల




**టి మీడియా, మార్చి 10,న్యూఢిల్లీ:** భారత విమానయాన సంస్థలు పశ్చిమాసియాలోని మరికొన్ని ప్రాంతాల అనుసంధానికి సిద్ధమయ్యాయి. రేపటి నుంచి మరిన్ని ప్రాంతాలకు విమాన సర్వీసులు అనుసంధానించనున్నట్లు వెల్లడించాయి. ఎయిర్ ఇండియా షెడ్యూల్ విడుదల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇండిగో కూడా ముంబయి–రియాద్– ముంబయి సేవలను ప్రారంభిస్తోందని పౌర విమానయాన శాఖ తెలిపింది.స్పైస్‌జెట్ కు ప్రత్యామ్నాయ విమానాశ్రయ అనుమతులను పొందేందుకు అవకాశం కల్పించింది. ముంబయి-రియాద్– ముంబయి సేవలను ప్రారంభిచాలని అకాసా ఎయిర్కు కూడా సూచించింది. టికెట్ల ధరలు సహేతుకంగా ఉండేలా చూడాలని మంత్రి రామ్మోహన్ నాయుడుఆదేశించారు. దుబాయ్, అబుదాబి, షార్జా, జెడ్డా, మదీనాకు విమాన సర్వీసులు మరిన్ని పెంచనున్నట్లు వెల్లడించారు. పరిస్థితిని రామ్మోహన్ నాయుడు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది. త్వరగతిన నిర్ణయాలకు స్వయంగా మంత్రే సమీక్ష నిర్వహిస్తున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.పూర్తి స్థాయి విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా దాని తక్కువ ధరల అనుబంధ సంస్థ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కలిసి బుధవారం పశ్చిమాసియాకు బయలుదేరడానికి మొత్తం 58 షెడ్యూల్డ్, నాన్–షెడ్యూల్డ్ విమానాలను నడుపుతామని తెలిపాయి. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌లతో ఈ ప్రాంతంలో పెరుగుతున్న వివాదం మధ్య, గగనతల పరిమితులు, మూసివేతలు ఉన్నందున విమానయాన సంస్థలు క్రమాంకనం చేసిన పద్ధతిలో సేవలను నిర్వహిస్తున్నాయి.
బుధవారం ఎయిర్ ఇండియా ఢిల్లీ, ముంబై నుండి జెడ్డాకు ఒక్కొక్క రౌండ్–ట్రిప్‌ను నడుపుతుంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్, కోజికోడ్ నుండి జెడ్డాకు ఒక్కొక్క రౌండ్–ట్రిప్‌ను నడుపుతుంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ మస్కట్‌కు షెడ్యూల్ చేసిన సర్వీసులను కూడా నడుపుతుందని, వీటిలో ఢిల్లీ, ముంబై, కన్నూర్, తిరువనంతపురం, తిరుచిరాపల్లి నుండి ఒక్కొక్కటి రౌండ్–ట్రిప్, కొచ్చి నుండి రెండు రౌండ్–ట్రిప్‌లు ఉంటాయని ఎయిర్‌లైన్ తెలిపింది. షెడ్యూల్ చేయబడిన సేవలతో పాటు, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లు యుఎఇకి, బయటికి మొత్తం 36 అడ్–హాక్ నాన్–షెడ్యూల్డ్ విమానాలను కూడా నడుపుతాయని, ఆ సమయంలో బయలుదేరే సమయంలో స్లాట్‌ల లభ్యత, ఇతర పరిస్థితులకు లోబడి ఉంటుందని తెలిపింది. ఈ విమానాలను సంబంధిత భారతీయ, స్థానిక నియంత్రణ అధికారుల నుండి అవసరమైన అనుమతులతో నడుపుతున్నట్లు తెలిపింది.




# 108 మంది మావోయిస్టులు లొంగుబాటు

## - రూ.3.6 కోట్ల నగదు, కిలో బంగారం స్వాధీనం

**టి మీడియా మార్చి 11 ,బస్తర్:** ఛత్తీస్‌గఢ్‌లో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు. బస్తర్ డివిజన్ ప్రధాన కార్యాలయంలో 108 మంది లొంగిపోగా, అందులో 44 మంది మహిళలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 101 ఆయుధాలు, కిలో బంగారం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నక్సల్స్ నుంచి రూ.3.61 కోట్ల నగదు, విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సుందర్‌రాజ్ పట్టిలింగం తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.3.29 కోట్లు రివార్డు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. లొంగిపోయిన ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యుల్లో ఒక్కొక్కరిపై రూ.8 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు.

### భారీగా డంప్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

ఇదిలా ఉండగా, లొంగిపోయిన మావోయిస్టుల వద్ద నుంచి భారీ సంఖ్యలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అందులో ఏకే–47, ఎస్?ఎల్?ఆర్? రైఫిల్స్, లైట్ మెషిన్ గన్లు, 303 రైఫిల్స్, బారెల్ గ్రెనేడ్ లాంచర్లు వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, లొంగిపోయిన వారిలో కీలక కార్యకర్తలు కూడా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. డివిజనల్ కమిటీ సభ్యులు రాహుల్ తెలం, పాండ్రు కోవాసి, జిత్రు ఓయం, పశ్చిమ బస్తర్ డివిజన్ నుంచి రామ్‌ధర్ అలియాస్ బిరు, ఉత్తర బస్తర్ డివిజన్ నుంచి మల్లేశ్? వంటి అనేక మంది కీలక కార్యకర్తలు ఉన్నారని చెప్పారు. వీరితో పాటు పీపుల్స్? లిబరేషన్? గెరిల్లా ఆర్మీ బెటాలియన్? కమాండర్ ముచాకి, ఆంధ్ర– ఒడిశా సరిహద్దు ప్రాంతానికి చెందిన డివిజన్? కమిటీ సభ్యుడు కోసా మాండవి కూడా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

### ప్రభుత్వం అండగా ఉంటుంది

మరోవైపు, భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడంపై ఛత్తీస్?గఢ్? ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ స్పందించారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. 2026 మార్చి 31నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ డెడ్? లైన్?గా పెట్టుకున్నారని, తాము ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని శర్మ పేర్కొన్నారు. ఆయుధాలు వదిలి, జనజీవన స్రవంతిలోకి వచ్చిన వారికి ప్రభుత్వం నుంచి పునరావాసం, నిరంతర భద్రతా వంటి సౌకర్యాలు కల్పించడంతో అనేక మంది మావోయిస్టులు లొంగిపోతున్నారని తెలిపారు. హింసను విడిచిపెట్టిన వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రశాంతమైన జీవితం గడపడానికి అవకాశం కల్పిస్తుందని ఆయన స్పష్టం చేశారు.అలాగే లొంగిపోయిన వారి వివరాలను విజయ్? శర్మ వెల్లడించారు. 108 మావోయిస్టుల్లో ఆరుగురు డివిజన్? కమిటీ సభ్యులు, ముగ్గురు కంపెనీ ప్లాటూన్? కమిటీ కమాండర్లు, 18 మంది ప్లాటూన్? పార్టీ కమిటీ సభ్యులు, 56మంది పార్టీ సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. అలాగే, జిల్లాల వారీగా చూస్తే, బీజాపుర్‌కు చెందిన 37 మంది మావోయిస్టులు, దంతేవాడకు చెందినవారు 30 మంది, సుక్మాకు చెందినవారు 18 మంది, బస్తర్‌కు చెందినవారు 16 మంది, నలుగురు నారాయణపుర్, ముగ్గురు కాంకేర్‌కు చెందినవారున్నారని తెలిపారు.

ప్రకటన చేశారు. వ్యవసాయ రంగంలో కీలక మార్పులకు నాంది పలికేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త ప్రతిపాదనలు సూచించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దామన్నారు. సాగులో సాంకేతికత, ఆధునిక పద్ధతులు, ఆవిష్కరణలు, వ్యవసాయాన్ని లాభసాటి చేసే విషయంలో అత్యున్నత ప్రమాణాలతో అగ్రికల్చర్ స్కూల్ ఏర్పాటు చేద్దామని సూచించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ స్థాయిలో దేశానికి తలమానికంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ తీసువద్దామని అన్నారు.రాష్ట్రంలో ఇటీవల జరిగిన వివిధ ఘటనలపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వేట్లపాలెం బాణాసంచా పేలుళ్లు, శ్రీకాకుళంలో డయేరియా, రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనల్లో అధికార యంత్రాంగం అలక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిలియనీర్ల కోసం పని చేయడం లేదని, పేదల కోసం పని చేస్తోందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు.

### ఉగాది కానుక

13 తేదీన అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు విడుదల చేస్తున్నామని ప్రకటించారు.అదేవిధంగా ఉగాది కానుకగా 2 లక్షల 50 వేల ఇళ్లకు గృహప్రవేశాలు చేస్తామని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ఇంద్రధనస్సు పేరుతో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. సమావేశానికి మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, కలెక్టర్లు హాజరయ్యారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాలు, స్వచ్ఛాంధ్ర, జీఎస్డీపీ లక్ష్యాలపై చర్చించారు. జిల్లాల్లో విజయవంతమైన కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పీపీపీ ప్రాజెక్టులు, ఆర్టీజీఎస్, సుపరిపాలనలో సాంకేతికత, పెట్టుబడులు, వైద్యారోగ్యం, సూపర్ సిక్స్ పథకాలపై సదస్సులో చర్చించారు.

### ట్రూ అప్ టూ ట్రూడౌన్

విద్యుత్ రంగంలో ట్రూఅప్ నుంచి ట్రూడౌన్‌కు తీసుకొచ్చినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. విద్యుత్ రంగంలో నూతన సంస్కరణలు అమలు చేసి విజయం సాధించామన్నారు. మైక్రో గ్రిడ్‌ను బలోపేతం చేసి ప్రజలపై భారం తగ్గించాలని అధికారులకు సూచించారు. ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త రావాలని లక్ష్యం పెట్టుకున్నారని, అంతేకాకుండా కొత్త ఆవిష్కరణలకు అన్ని విధాలా సాయం అందించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.

### 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్

ఈ ఏడాది లక్ష్యాల కింద 15 పాయింట్లు తీసుకొస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌తో పాటు ఇతర కార్యక్రమాలు అమలు చేశామన్నారు. పారదర్శకతను ప్రాధాన్యతగా తీసుకున్నామని వివరించారు. ఎక్కడా చిన్న తప్పు లేకుండా ముందుకెళ్తున్నామన్నారు. రైతు సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, రైతన్న మీకోసం కార్యక్రమం మరింత ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి చేయాలంటే అనేక అవకాశాలు ఉంటాయన్న సీఎం, ఫర్వాలేదు అనే ఉదాసీనత ఉంటే ముందుకు వెళ్లలేమని అధికారులతో అన్నారు. ఒక్కోసారి మనం తీసుకున్న నిర్ణయాలు దీర్ఘకాలంలో ఫలితాలు ఇస్తాయని వాటిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ వెళ్తే మంచి ఫలితాలు సాధిస్తామన్నారు.ఒకప్పుడు విజన్ 2020 పెడితే చాలామంది విమర్శించారు, నా విజన్ సాధ్యమైన తర్వాత ప్రతిఒక్కరూ విజన్ 2047తో ముందుకెళ్తున్నారు. కొత్త ఆలోచనలు పంచుకుందాం, వాటిని సరైన దారిలో అమలు పరుద్దాం. స్పష్టత, సమన్వయం లేకపోతే అనుకున్న ఫలితాలు రావు. అందరం సమష్టిగా పనిచేసి నూతన సంస్కృతికి శ్రీకారం చుట్టాం. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు సంక్షేమం ఇస్తూనే ఉండాలి. ఈ 20 నెలల్లో చాలా అభివృద్ధి సాధించగలిగాం. ఇదే విధానం కొనసాగిస్తూ మరింత శ్రద్ధతో పని చేయాలి.' – చంద్రబాబు, ముఖ్యమంత్రిఖరీఫ్ సాగు కోసంమే 15 నుంచే సిద్ధమవుదామన్న సీఎం, ప్రతి వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలూ అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమర్థ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని, గడిచిన 2 నెలల్లో 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయన్నారు. 90 రోజులపాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా కాల్వల పూడికలు, చెరువుల లింకేజ్ వంటి కార్యాచరణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయని వెల్లడించారు.

### భూవివాదాలు ఉండవు

వచ్చే ఆర్థిక ఏడాదికి సాగు సీజన్‌ను ముందుకు తీసుకొచ్చేలా ప్రణాళిక సిద్ధం చెయ్యాలన్నారు. వెలుగొండను జులై నాటికి పూర్తిచేసి నీటిని ఇస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027లో పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయనున్నట్లు వివరించారు. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా తయారు చేస్తామని స్పష్టం చేశారు. వాస్తవాలన్నీ పోర్టల్‌లో పెడితే వివాదాలు తగ్గుతాయని, పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలన్నారు. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయని సీఎం చంద్రబాబు అన్నారుఇటీవల జరిగిన కొన్ని పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేసిన సీఎం, బాణసంచా ప్రమాదం, డయేరియా, పాల కల్తీ ఘటనలు తననెంతగానో బాధించాయన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలను సూచించారు. కలెక్టర్లు, కార్యదర్శులు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని, ప్రజల ప్రాణాలు లెక్కచేయకుండా వ్యవహరిస్తే కఠినంగా ఉంటానన్నారు. నీరు కలుషితం, పాలు కల్తీ అవుతుంటే ఆయా విభాగాలు ఏం చేస్తున్నాయి? బాణసంచా నిబంధనలకు విరుద్ధంగా తయారు చేస్తుంటే ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు.

### క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే

కలెక్టర్లు కనీసం 8 రోజులు, సీనియర్ సెక్రటరీలు 4 రోజులపాటు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని సీఎం ఆదేశించారు. సంబంధిత వివరాలను పోర్టల్ తయారుచేసి ఆన్‌లైన్‌లో పెట్టేలా సీఎస్ బాధ్యత తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులను అప్రమత్తం చేయాల్సింది కలెక్టర్లేనని సూచించారు. సంజీవని ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా సమర్థంగా అమలు చేయాలని, 72 లక్షల మందికి వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు స్క్రీనింగ్‌లో తేలిందన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందించాలని, గత పాలకులు చేసిన తప్పు వల్ల జేజేఎం కింద నిధులు కోల్పోయామని తెలియజేశారు.

### ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్టు శంకుస్థాపన

పెట్టుబడుల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాజెక్టులపై కలెక్టర్లు వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టులన్నీ గ్రౌండ్ అయ్యే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని స్పష్టం చేశారు. మార్చి 23వ తేదీన ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్టు శంకుస్థాపన చేయబోతున్నట్లు ప్రకటించారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. 2028 మార్చిలోగా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించామని తెలిపారు. కొప్పర్తి, ఓర్వకల్లు లాంటి ప్రాంతాలు పారిశ్రామిక క్లస్టర్లుగా తయారు కావాలన్నారు. 2047కి 55 లక్షల తలసరి ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధ ప్రభావాలు మనపై కూడా పరోక్షంగా పడుతోందని సీఎం అన్నారు. గుడ్లు, అరటి లాంటి ఉత్పత్తుల ధరలు ఈ కారణంగా పడిపోతున్నాయని చెప్పారు. ప్రత్యామ్నాయ మార్కెట్లకు మన ఉత్పత్తులు చేరుకోవాలని సూచించారు.